# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 81 | వరంగల్ | ఆదివారం, 07 డిసెంబర్ 2025 | పేజీలు : 03









## పాలకుర్తి సర్పంచి పీఠం

# ఎవరిదో!



- కమ్మగాని ఫ్యామిలీల మధ్యనే పోరు
- పెను ఆసక్తి రేపుతున్న జీపీ ఎన్నికలు
- సవాల్ గా తీసుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి: నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తి పంచాయతీ ఎన్నికలు సర్వత్ర ఆసక్తి రేపుతున్నాయి. నిన్న మొన్నటి వరకు నామినేషన్ల పర్వం హడావుడి ఉండగా.. ప్రస్తుతం బరిలో ఎవరెవరు ఉంటారనే చర్చ కొనసాగుతున్నది. ఏది ఏమైనా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బారాసా అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి ఈసారి ఓటర్ మహాశయులు ఎవరికి పట్టం కడతారో మరికొన్ని రోజులపాటు వేచి చూడాల్సిందే.

### కమ్మగాని కుటుంబాల మధ్యనే పోటీ

ప్రధాన పార్టీల నుంచి పాలకుర్తి సర్పంచి అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన కమ్మగాని పుష్పలీల (నాగన్న గౌడ్), కమ్మగాని విజయ (నాగన్న గౌడ్) కాంగ్రెస్, బిఆర్ఎస్ ల నుంచి పోటీలో ఉన్నారు. బిసి మహిళా రిజర్వేషన్ కావడంతో ఇద్దరు మహిళలు ప్రధానంగా పోటీలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీరితోపాటు మరికొందరు కూడా స్వతంత్రులుగా బరిలో ఉండనున్నారు. అంతేగాక ప్రధాన పార్టీల అభ్యర్థులకు పాలకుర్తి గ్రామంపై ప్రత్యేక పట్టుంది. గతంలోనూ ఈ కుటుంబాల నుంచి పదవులు దక్కాయి. ఇద్దరు ప్రధాన అభ్యర్థులు గతంలో ఎంపిటిసిలుగా గెలుపొంది పరిపాలించారు. ఆయా అనుభవం కూడా ఉండడంతో మరోసారి సర్పంచ్ పీఠం దక్కించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇక రాజకీయంగా మరోసారి అభ్యర్థులకి సర్పంచి అవకాశం రావడంతో పాలకుర్తి జిపి ఎన్నికలు ఆసక్తిని రేపుతున్నాయి. పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ ప్రధానంగా కొనసాగుతుంది. నలుగురి నోట కూడా సర్పంచి ఎన్నికల గురించి ప్రస్తావన వస్తోంది. ఇంకెందుకు ఆలస్యం అసలైన సర్పంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటర్లు సిద్ధం కావాల్సిందే మరి.







## పారదర్శకంగా

# ఎన్నికలు జరగాలి

- ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్
- జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా

2 గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణం లో , నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ , జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మైక్రో అబ్జర్వర్ల కు సూచించారు. శనివారం జిల్లా IDOC కార్యాలయంలో మైక్రో అబ్సర్వర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. - పాలకుర్తి వాణి, జనగామ



## హోంగార్డ్స్ సేవలు

# ప్రశంసనీయం

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- ఘనంగా హోంగార్డ్స్ దినోత్సవం

3 లో



# పారదర్శకంగా ఎన్నికలు జరగాలి

- **ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణం లో , నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ , జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మైక్రో అబ్జర్వర్ల కు సూచించారు. శనివారం జిల్లా IDOC కార్యాలయంలో మైక్రో అబ్సర్వర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పలు సూచనలను తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని, నైతికంగా వ్యవహారిస్తూ.. ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు తమ చెక్లిస్టో ప్రతి అంశంపై “అవును/కాదు” గా నమోదు చేసి, గమనించిన లోపాలు లేదా సంఘటనలను ప్రత్యేక రిపోర్ట్లో పొందుపరచాలన్నారు. పోలింగ్ స్టేషన్లో బ్యాలట్ బాక్స్ను సరైన విధంగా ఫిక్స్ చేయాలని ఎంట్రీ పాస్ సిస్టమ్ను కచ్చితంగా అమలు చేయలన్నారు. ఓటరు గుర్తింపు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఇండెలిబుల్ ఇంక్ సరైన విధంగా అప్లై చేయడం, బ్యాలెట్ పేపర్ కౌంటర్ ఫాయిల్లో ఓటర్ వివరాలు నమోదు, పోలింగ్లో రహస్యత్వం పూర్తి స్థాయిలో నిర్ధారించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల ప్రవర్తన, వారి ఫిర్యాదులపై తక్షణ చర్య, గ్రామపంచాయతీ కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లు పరిశీలించడం, కౌంటింగ్కు సంబంధించిన ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం, ఫలితాల ప్రకటన, ఎన్నిక సర్టిఫికేట్ జారీ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్ మాట్లాడుతూ పోలింగ్ ఏజెంట్ల హాజరు, వారి కార్యకలాపాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటించాలన్నారు. పోలింగ్ స్టేషన్లో అనవసర రద్దీ లేకుండా యాక్సెస్ నియంత్రణ కౌంటింగ్ ప్రక్రియలో పారదర్శకత, వీడియో రికార్డింగ్, ప్రోటోకాళ్ల అనుసరణ ఫలితాల ప్రకటనా విధానం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఫలితాల అనంతరం నిర్వహించే ఉపసర్పంచ్ ఎన్నికను తెలంగాణ పంచాయతీ రాజ్ నియమాల ప్రకారం పర్యవేక్షించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు తప్పనిసరిగా పోలింగ్ టీమ్లతో కలిసి పోలింగ్ స్టేషన్లు ,రిసెప్షన్ సెంటర్లు సమయానికి చేరుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో Assured Minimum Facilities (AMFs) పూర్తిగా అందుబాటులో ఉన్నాయ, లేదా అని తనిఖీ చేసి ధృవీకరించాలన్నారు. ఏ పరిస్థితుల్లోనూ మైక్రో అబ్జర్వర్లు ప్రెసైడింగ్ ఆఫీసర్ లేదా పోలింగ్ ఆఫీసర్ పాత్రలో వ్యవహరించకూడదన్నారు. పోలింగ్ ఏజెంట్లు సక్రమంగా హాజరయ్యారా, వారు ఎన్నికల సంఘం (ECI/SEC) మార్గదర్శకాలు పాటిస్తున్నారా అన్నది పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, ఇంచార్జ్ డి పి ఓ వసంత పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వర్ ఆలయంలో ములుగు కలెక్టర్ పూజలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తిలో ని పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ కు ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు.ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది రమేష్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.



# నవోదయలో అపూర్వ సమ్మేళనం




**పాలకుర్తి వాణి, ఖమ్మం :** 1986లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన విద్యార్థుల సర్వతోముఖ వికాసాభివృద్ధికై దేశవ్యాప్తంగా జిల్లాకు ఒకటి చొప్పున "నవోదయ విద్యాలయం"ను స్థాపించారు. ఇందులో ఆరవ తరగతి నుంచి 12 వ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్ లో చ నవోదయ విద్యార్థులు ఈ నెల 6, 7 తేదీలలో "మిలన్ 2025"పేరుతో పాలేరు నవోదయ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారు. పాలేరు నవోదయలో పండగగా జరిగే ఈ కార్యక్రమంలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య శిబిరం తదితర సామాజిక సేవా కార్యక్రమాల్ని మిలీనియం బ్యాచ్ ఘనంగా నిర్వహించబోతోంది. అందుకుగాను గత రెండు మాసాలుగా వారు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనటానికి పూర్వ విద్యార్థులు, వారికి పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు, సారథ్యం వహించిన ప్రధాన ఆచార్య బృందం, తదితర అధికార అనధికార బృందం తరలివస్తున్నది. సమాజంలో మమతాను రాగాలు, మానవ సంబంధాలు అడుగంటుతున్న తరుణంలో చిన్ననాడు తమకు చదువు సంధ్యలు, సంస్కారం నేర్పిన ఆ సరస్వతి ఒడికి చేరుతున్న అతిథులందరికీ సాదర స్వాగతం పలుకుతూ కార్యక్రమం జయప్రదం కావాలని ఆశిస్తూ డాక్టర్ శంకరమంచి శాంప్రసాద్ అభినందించారు.




గ్రామీణ ప్రాంత ఆవశ్యకతపై

# అవగాహన

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** హనుమకొండ చైతన్య విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ విద్యార్థులు శనివారం సైదాపూర్ మండలం కేంద్రంలో పిఆర్ఏ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతం ఆవశ్యకతపై రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఏయే పంటలు సాగు చేస్తారనేది తెలుసు తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వరి సాగు చేస్తారని తెలిపారు. ఎల్లంపల్లి గ్రామంలోని ముఖ్య కూడలిలను డ్రాయింగ్ వేసి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతంలో నీటి నిల్వ ఎక్కువగా ఉంటుంది. అందుకోసమే వరి సాగును ఎక్కువ చేస్తారని విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమంలో మహేష్, విష్ణు వర్ధన్, అంజలి పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు చాలా కీలకం

**పాలకుర్తి వాణి, జనగామ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగం గా లింఘాల ఘనపుర్ మండలం బండ్ల గూడెం రైతు వేదిక లో పి ఓ లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించి.. పలు అంశాల మీద పి ఓ లకు కలిగిన అవగాహన ను కలెక్టర్ స్వయం గా ప్రశ్నలు అడిగి పరీక్షించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు.







# శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం

**■ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్స్ అందిస్తూ సేవలు ప్రశంసనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. శనివారం పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,శ్రీనివాస్, ప్రభాకర్తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**ఎన్నికలను సజావుగా నిర్వహించాలి**

గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ప్రశాంతమైన వాతావరణం నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కాజీపేట ఏసీపీ కార్యాలయంలో తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్పెషల్ గ్రేవ్,ఎస్టీ.ఎస్సీ, పెండింగ్ కేసులతో పాటు, కార్యాలయం సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. చివరగా కాజిపేట్ కాజీపేట డివిజన్ పోలీస్ అధికారులతో సిపి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై అలసత్వం వహించవద్దని వరంగల్ సిపి అధికారులకు సూచించారు. సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, కాజీపేట ఏసీబీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు పుల్యాల కిషన్, సుధాకర్ రెడ్డి, చేరాలు, శ్రీధర్ రావు, పులి రమేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రామచందర్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరుపల్లి యాదగిరి స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గణపురం భాస్కర్ గాదపాక రవికుమార్ గాయపాక కరుణాకర్ గాపాక సోమన్న గాయాల నాగరాజు చెర్పెల్లి అశోక్ చెరుపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదేపాక భాస్కర్, ఆదినారాయణ, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి గౌడ్, గడ్డంయాక సోమయ్య,గంగు కృష్ణమూర్తి, ఎడవెల్లి సోమల్లయ్య, ఎండి.మదర్, రమేష్, బైరు భార్గవ్, ఎండి సలీం, పన్నీర్ వెంకన్న, పాల్గొన్నారు.








# గ్రామ దేవతలకు పూజలు

## కాంగ్రెస్ సర్పంచ్ బరిలో పుష్పలీల

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలోపాలకుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలకుర్తి లోని గ్రామ దేవత (బొడ్రాయికి) పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, గ్రామ దేవత దీవెనలతో సర్పంచ్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# కవలల 'తాటి చెట్లు'

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం శివారులోని గిరకతాటి వనం వద్ద ఓ కవలల తాటి చెట్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఓకే వేర్లపై సమాంతరంగా ఎదుగుతూ తాటి వృక్షాలుగా రూపాంతరం చెందాయి. ఈ మార్గం గుండా ప్రయాణించే రైతులు, కల్లు ప్రియులు చెట్లు భలే ఉన్నాయని గుసగుసలాడుతున్నారు. కవలల తాటి చెట్లను పాలకుర్తి వాణి ప్రతినిధి శనివారం తన కెమెరాలో బంధించారు.**

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341